773) మాళవి/కురంజి

ప॥ శ్రావణబహుళాష్టమి నవరేత్రి కాడను। శ్రీవిభుడుదయించె చెలులార వినరే॥

చ॥ అసురలశిక్షించ నమరులరక్షించ। వసుధభారమెల్ల నివారింపను।
వసుదేవునికిని దేవకీదేవికిని। అసదృశమగు కృష్ణు డవతారమందెను॥

చ॥ గోపికల మన్నించ గొల్లలనెల్లా గావగ। ద్వాపై మునులనెల్లా దయసేయను।
దీపించ నందునికి దేవియైనయశోదకు। యేపున సుతుడై కృష్ణు డిన్నిటా బెరిగెను॥

చ॥ పాండవుల మనుపగ పదారువేల బెండ్లాడగ। నిండి శ్రీవేంకటాద్రిపై నిలుచుండగా।
నండ నలమేల్మంగ నక్కున గాగలించగ। దండియై గృష్ణుడు తగనుతికెక్కెను॥